# సురక్షితమైన వైర్లు

నివాస సముదాయాలు, వాణిజ్య భవనాల కోసం కేఈఐ ఇండస్ట్రీస్ ప్రత్యేకమైన అగ్ని నిరోధక వైర్ల శ్రేణిని విడుదల చేసింది. 'కాన్ ఫ్లేమ్' పేరుతో అందుబాటులోకి తెచ్చిన ఈ వైరింగ్ సొల్యూషన్లు ముఖ్యంగా బహుళ అంతస్తుల భవనాలు, హోటళ్లు, ఆసుపత్రులు, ఇతర వాణిజ్య సంబంధ అవసరాలకు అత్యంత ఉపయోగకరంగా ఉంటాయని కంపెనీ చెబుతోంది. వైర్ల పైన ఉండే కవచాన్ని ప్రత్యేకంగా అగ్ని నిరోధక పీవీసీ సమ్మేళనంతో తయారు చేసినట్లు పేర్కొంటోంది. ఎరుపు, పసుపు, నీలం, నలుపు, ఆకుపచ్చ ఊదా వంటి విభిన్న రంగుల్లో లభ్యమయ్యే ఈ వైర్లు దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన ఎలక్ట్రికల్ దుకాణాల్లో లభిస్తాయి.

